భదంతాచార్య బుద్ధఘోషుని విసుద్ధిమగ్గ

# శీలం - ధ్యానం

సంక్షిప్త అనువాదం : **బోధచైతన్య**



# శీలం-ధ్యానం

విసుద్ధిమగ్గనుండి సంక్షిప్త అనువాదం:

**బోధచైతన్య**

ప్రచురణ:

**ధర్మదీపం ఫౌండేషన్**

హైదరాబాద్ స్టడీసర్కిల్

1-2-365/25/సి, ఇందిరాపార్క్ క్రాస్‌రోడ్స్,

దోమల్‌గూడ, హైదరాబాద్-500 029.

ఫోన్:040-27635654.

# Sheelam-Dhyanam

Translated by : Bodha Chaitanya

# శీలం-ధ్యానం

అనువాదం : **బోధచైతన్య**

© **ధర్మదీపం ఫౌండేషన్**

| | | |
|---|---|---|
| ముఖచిత్రం | : | కేలనీయ (శ్రీలంక) విహారంలోని బుద్ధఘోషుని కుడ్యచిత్రం *(భదంతాచార్య బుద్ధఘోషుడు తాను రచించిన విసుద్ధిమగ్గను, ఆ మహావిహారానికి చెందిన సంఘపాల స్థవిరునికి సమర్పిస్తున్న దృశ్యం.)* |
| మొదటి ముద్రణ | : | ఆగష్టు, 2012 |
| ప్రచురణ సంఖ్య | : | 18 |
| ప్రతులు | : | 1000 |
| వెల | : | ₹ 150/- |

*ప్రతుల కొరకు:*

**ఆర్ట్స్ & లెటర్స్**

ఫోన్ : 040-27635654

డి.టి.పి.

**శ్రీమారుతీ గ్రాఫిక్స్**

సెల్: 9949298724

*ముద్రణ:*

**కళాజ్యోతి ప్రాసెస్ ప్రైవేట్ లిమిటెడ్**

1-1-60/5, ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్

ముషీరాబాద్, హైదరాబాద్-500 020

ఫోన్ : 040-27645536

# విషయానుక్రమణిక


## శీలం

1. అనువాదకుని మాట
2. ఆచార్య బుద్ధఘోషుడు 1
3. ఉపోద్ఘాతం 7
4. శీలం 9
5. ప్రాతిమోక్షసంవరశీలం 19
6. ఇంద్రియసంవరశీలం 25
7. ఆజీవపారిశుద్ధిశీలం 36
8. ప్రత్యయసన్నిశ్రితశీలం 46
9. సంక్లేశ వ్యవదానములు 54

<u>అనుబంధములు</u>

1. క్లేశములు, ఉపక్లేశములు 56
2. కర్మపథము 61

## ధ్యానం *

1. సమాధి 66
2. పలిబోధలు 68
3. కర్మస్థానదాయకుడు 83
4. నలభై కర్మస్థానములు 86
5. ధ్యానానికి అనుకూలించని నివాస స్థలాలు 89
6. పృథివీకసిణం 96
7. నాలుగు ధ్యానములు 115
8. ఆరూప్య సమాపత్తులు 126
9. బుద్ధానుస్సతి 131
10. ధమ్మానుస్సతి 144
11. సంఘానుస్సతి 151
12. సీలానుస్సతి** 154
13. చాగానుస్సతి 156
14. దేవతానుస్సతి 157
15. అశుభకర్మస్థానం 158
16. కాయగతాసతి 167
17. మరణానుస్సతి 176
18. ఆహారంలో పటిక్కూలసంజ్ఞ 182
19. ఆనాపానస్సతి 187
20. ఉపశమం 198
21. బ్రహ్మవిహారాలు 200
22. ఇద్ధివిధములు 220
23. అభిజ్ఞలు 234
24. సమాధి ఆనిశంసలు 242


* మూలంలోని విషయానుక్రమణికకు కొంచం భిన్నంగా ఉంటుంది ఇక్కడి విషయసూచిక.

** పాళీభాషలో శ,ష హల్లులుండవు. సంస్కృతంలోని విసర్గ కూడా పాళీలో ఉండదు. ఇక తెలుగుభాషలోని అచ్చుల్లో ఋ,ౠ,ఎ,ఒ,ఔ పాళీలో లేవు.

# ఆచార్య బుద్ధఘోషుడు

సుమారు వెయ్యిన్నీ ఆరువందల ఏండ్ల క్రితం గయాక్షేత్రానికి సమీప గ్రామంలో ఒక బ్రాహ్మణ యువకుడు ఆనాటి బ్రాహ్మణులు ఏమేమి చదువులు చదివేవారో ఆ చదువులన్నీ చదివి అందులో గొప్ప పాండిత్యం గడించినాడు.

ఆ యువకుడు వాదప్రీతి కలిగినవాడు కనుక ఎక్కడెక్కడ ప్రసిద్ధులైన ఆచార్యులున్నారో అక్కడికి వెళ్ళి తన వాదాన్ని వినిపించేవాడు. ఇలా జంబూద్వీపం అంతా తిరుగుచూ దక్షిణాపథంలో ఒక బౌద్ధవిహారానికి వెళ్ళి అక్కడ రేవతభిక్షువు ఎదుట యోగవిషయాల మీద తన వాదాన్ని గంభీరమైన కంఠస్వరంతో వినిపించినాడు.

"ఈ యువకుడు మహాబుద్ధిశాలి, ప్రతిభావంతుడు, వైరాగ్యం పుష్కలంగా కలిగినవాడు. సరియైన దారిలో పెట్టితే గొప్పగా రాణిస్తాడు" అని రేవతుడు మనస్సులో అనుకొని పైకి "ఎన్నో ఏండ్లయ్యింది కర్ణకఠోరమైన ధ్వని విని! ఎప్పుడో చిన్నప్పుడు మా పల్లెలో విన్న గాడిదఓండ్ర మళ్ళీ ఇప్పుడు ఇన్నాళ్ళకు వింటున్నాను!" అన్నాడు. "నా వాదాన్ని గాడిదఓండ్ర అనడంతోనే గెలుపు నీది అయిపోతుందా? నా వాదం అసలు నీకర్థమైందా?" ప్రశ్నించినాడు యువకుడు.

రేవతుడు ఆ వాదంలోని ఒక్కొక్క వాక్యాన్ని తీసుకొని చక్కని వివరణ ఇచ్చి చిట్టచివర "ఆ వాదంలోని వైషమ్యాలను ఎత్తిచూపినాడు. "తను నేర్చుకోవలసింది ఇంకా చాలా ఉన్నది" అనిపించింది యువకునికి. "సరే ఇక నీ వాదన వినిపించు" అన్నాడు.

రేవతుడు అభిధర్మంనుండి కొంతభాగాన్ని వినిపించాడు. "ఇదేమి వాదన? లోకంలో వాడుకలో లేని పదాలను గుత్తులు గుత్తులుగా కూర్చి వాక్యాలు చేసి వినిపిస్తే నాకేమి అర్థమవుతుంది? ఆ గుత్తులకు అర్థం ఏమిటో మొదట చెబితే ఆ పైన వాదించగలను" అన్నాడు యువకుడు. "నేను పలికిన వాదం

సమ్మాసంబుద్ధవాదం. దీన్ని నీవు తెలుసుకోగోరితే ముందుగా ప్రవ్రజ్య (going forth into homelessness) తీసుకొనవలెను" అన్నాడు రేవతుడు.

యువకుడు ప్రవ్రజ్య తీసుకొన్నాడు. ఆ యువకునికి రేవతుడు బుద్ధఘోషుడు అని పేరు పెట్టినాడు. రేవతుని శిక్షణలో త్రిపిటకాలను అధ్యయనం చేసినాడు. రేవతునితో తన ప్రథమ సమావేశం గుర్తుకు వచ్చినప్పుడల్లా "ఎంత సుదినం ఆ దినం! తుచ్ఛమూ (empty) పలావమూ (chaff = పొట్టు) అసారమూ నిస్సారమూ అయిన చదువును గొప్ప చదువనుకొని విర్రవీగుచుండిన నా అజ్ఞానాంధకారం పటాపంచలయిన దినం ఆ దినం! నిత్యస్మరణీయదినం!" అనుకొనేవాడు.

ఆ సౌభాగ్యదినాన్ని మనస్సులో పెట్టుకొని "జ్ఞానోదయం" అనే గ్రంథాన్ని రచించినాడు. ఆ తరువాత పరిత్తములకు (పరిత్రాణములు = protective recitals) వివరణం వ్రాయదలచగా రేవతుడు ఇలా హితబోధ చేసినాడు: "ఆయుష్మంతుడా, ఇక్కడ ధర్మం క్షీణదశలో ఉన్నది. ప్రస్తుతం త్రిపిటకముల వరకు నిలిచియున్నది. రాబోవు కాలంలో అవి కూడా ఇక్కడ అంతరించే సూచనలు కనిపిస్తున్నాయి. అశోకచక్రవర్తి కుమారుడు మహేంద్రుడు త్రిపిటకములను, అట్ఠకథలను (commentaries = వ్యాఖ్యానములు) శ్రీలంకలో ప్రవేశపెట్టిననాటినుండి అవి అక్కడ పరంపరా గతంగా కాపాడబడుచూ నేటికీ చెక్కుచెదరకుండా ఉన్నవి. నీవు ఆ దేశం వెళ్ళి సింహళభాషలో భద్రపరుపబడియున్న అట్ఠకథలను మళ్ళీ మాగధిలోకి (పాళీభాషలోకి) అనువదించి లోకోపకారం చేయుము."

గురువు ఆజ్ఞను తలదాల్చి బుద్ధఘోషుడు శీలంకకు ప్రయాణమయ్యాడు. ధర్మసంరక్షణకు కేంద్రబిందువుగా ఖ్యాతికెక్కిన మహావిహారం చేరి అక్కడ సంఘపాలస్థవిరుణ్ణి ఆశ్రయించినాడు.

"సింహళభాషలోని అట్ఠకథా గ్రంథాలను మాగధిలోకి అనువదించేందుకు వచ్చినాను. ఆ గ్రంథాలను చూసేందుకు నాకు అనుమతి ఇవ్వండి" అని బుద్ధఘోషుడు అక్కడి మహావిహార పెద్దభిక్షువులను ప్రార్థించినాడు. "చాలా సంతోషం. కానీ నీ శక్తిసామర్థ్యాలు ఏమిటో మాకు తెలియదుకదా! 'శక్తిమంతుడనే'

అని నిరూపించుకొనే బాధ్యత నీది. నీకు పరీక్షగా రెండు గాథలను (verses) ఇస్తాము. ఆ గాథలకు వివరణం వ్రాసి మాకు చూపించుము" అని ఆ పెద్దభిక్షువులు సంయుక్తనికాయంనుండి రెండు గాథలను* పఠించి సమావేశం ముగించారు.

బుద్ధఘోషుని ఆలనపాలన చూసుకొంటున్న సంఘపాలస్థవిరుడికి అతని సామర్థ్యం మీద గట్టి నమ్మకం కనుక ఇలా ప్రోత్సహించినాడు: "రెండు గాథల్లో మొదటిది దేవపుత్రుని ప్రశ్న. అదేమంత ముఖ్యం కాదు. రెండవ గాథ భగవానుని సమాధానం. త్రిపిటకముల సారం అందులో ఇమిడి యున్నది. తొందరేమీ వద్దు. నిదానంగానే వివరణాన్ని వ్రాయుము. ఆ పెద్దభిక్షువులందర్ని ఆశ్చర్యంలో పడవేసేలా ఉండాలి వివరణ!"

సంఘపాలుని సూచనను తలదాల్చి బుద్ధఘోషుడు ఆ ఒక్క గాథను వివరించే నెపంతో త్రిపిటకాల్లోని సారాన్నంతా పిండి విసుద్ధిమగ్గ** (Path of purification) పేరుతో వేయి తాళపత్ర పుటల్లో వివరణం వ్రాసి ఆ పెద్దభిక్షువులకు సమర్పించినాడు.

---

* *ఈ పుస్తకం 9,10 పేజీల్లో ఈ గాథలను చూడగలరు.*

** మట్టి తిని జీవిస్తూ భూమి మీద ప్రాకులాడే ఒక చిన్న కీటకానికి **గండుప్పాదం** అని పేరు. చాలా మితంగా మట్టిని తింటుంది. కాస్త ఎక్కువ తింటే పృథివి తరిగిపోతుందనే భయంతో మితంగానే తింటుందట! ఎంత అహంకారం! **కికీ** అనే పక్షి గుడ్డును పెట్టినపుడు ఆ గుడ్డు మీద వెల్లికలా పరుండి ఆకాశాన్నే (sky) చూస్తూ ఉంటుందట. ఆకాశం విరిగి గుడ్డు మీద పడి నలగగొట్టేస్తుందని దాని భయమట! ఎంత మౌఢ్యం! **కుంతినీ** అనే చాలా సన్నని తేలికపాటి పక్షి భూమి మీద నడిచేటప్పుడు పాదాలను ఆన్చీఆన్చకుండా నడుస్తుందట. దాని భయమేమిటంటే తాను కాస్త దృఢంగా అడుగులు వేస్తే ఆ ఒత్తిడికి తట్టుకోలేక భూమి కంపించి పోతుందనే భయమట! ఎంత మౌఢ్యం! ఎంత అహంకారం! **"యక్షానురూపో బలి"** అనే సామెత ప్రకారం ఈ మౌఢ్యం, ఈ అహంకారం, ఈ భయం, ఈ ఆందోళన మానవుల్లోనూ ఉన్నది. మానవుల ఈ మోహదుర్గ్మతకు విరుగుడుగా బుద్ధఘోషాచార్యుల వారు విసుద్ధిమగ్గను రచించినారు.

ఆ వివరణాన్ని పఠించిన పెద్దభిక్షువులు "అహోబత" అని ముక్కు మీద వేలు వేసుకొన్నారు. "ఆశ్చర్యం పరమాశ్చర్యం" అనుకొంటూ బుద్ధఘోషుణ్ణి సాదరగౌరవంగా వీక్షిస్తూ "మోరండఖేటకా,* నీ గురువు రేవతభిక్షువు ఏ శుభముహూర్తంలో నీకు బుద్ధఘోషుడు అని పేరు పెట్టాడో మాకు తెలియదుగానీ అది సార్థకనామమే అని నీవు నిరూపించుకొన్నావు. నీ కంఠస్వరగాంభీర్యం భగవానుని స్వరగాంభీర్యాన్ని తలపిస్తున్నవిధంగా ఉన్నదని భావించి నీకు ఆయన బుద్ధఘోషుడని నామకరణం చేసియుండవచ్చు. ఘోష శబ్దానికి కీర్తి అనే అర్థమూ ఉన్నది. నీ కీర్తి కూడా బుద్ధకీర్తిలాగా విస్తరించబోతున్నది. ఈ అర్థంలోనూ బుద్ధఘోషుడు అనే పేరు నీకు సార్థకనామంగానే ఉన్నది. నీవు సామాన్యుడవు కాదు. మైత్రేయభగవానుడే అని కూడా అభిప్రాయం కలుగుచున్నది. మూలభాష మాగధి జంబూద్వీపంలో ఒక కృతకభాష తాకిడికి లోనయి విలవిలలాడుచున్నది. మూలభాషను సుస్థిరంగా ఆచంద్రతారార్కంగా నిలబెట్టే బాధ్యత నీ భుజస్కంధాలపై వేసుకొనుము. సింహళభాషలోని అట్ఠకథలను మాగధికి అనువదించుము. ఈ విహార గ్రంథాలయాన్నే నీకు అప్పగించివేస్తాము" అని పెద్దభిక్షువులు బుద్ధఘోషుణ్ణి ప్రశంసలతో ముంచెత్తినారు.

ఆపైన అక్కడ ఆచార్య బుద్ధఘోషునికి అన్నీ రాచమర్యాదలే. అనూరాధాపురంలోని మేఘవనంలో ఉన్నట్టి మహావిహారంలో మహానిగమస్వామి అనే ధనిక ఉపాసకుడు నిర్మించిన రాజభవనంలాంటి నివాసాన్ని బుద్ధఘోషునికి శాశ్వతనివాసస్థలంగా కేటాయించినారు.

---

* *ఇది భిక్షుసంఘంలో ఆచార్య బుద్ధఘోషుణ్ణి సంబోధించే వ్యవహార నామధేయం. ఇది ఇంటిపేరు. ఊరిపేరును ఇంటిపేరుగా వాడుకోవడం తెలుగువాళ్ళలో కనిపించే ప్రత్యేకత అనవచ్చు. ఈ చిన్న ఆధారంతో బుద్ధఘోషుడు తెలుగు ప్రాంతీయుడనే వాదమూ ఉన్నది. మోరండఖేటక అనేది పాళీకరణం చేయబడిన తెలుగుపదం. నెమలిగుడ్లపల్లి లేదా నెమలిగుడ్లూరు కావచ్చు. విసుద్ధిమగ్గలో పదిపన్నెండు అచ్చతెలుగు పదాలు కనిపించడం కూడా మరో చిన్న ఆధారంగా తీసుకోవచ్చు. ఆచార్య బుద్ధఘోషుడు ఆంధ్రప్రాంతీయుడనే వాదమే పై చేయిగా ఉన్నది.*

జీవిత చరమాంకం వరకు అక్కడే ఉండిపోయిన ఆచార్య బుద్ధఘోషుడు క్రింది అట్ఠకథలను (commentaries) సింహళభాషనుండి పాళిభాషకు అనువదించినాడు.

1. **సమంతపాసాదికా** - వినయఅట్ఠకథ
2. **కంఖావితరణీ** - ప్రాతిమోక్షఅట్ఠకథ
3. **సుమంగళవిలాసినీ** - దీఘనికాయఅట్ఠకథ
4. **పాపంచసూదనీ** - మజ్ఝిమనికాయఅట్ఠకథ
5. **సారత్థప్పకాసినీ** - సంయుత్తనికాయఅట్ఠకథ
6. **మనోరథపూరణీ** - అంగుత్తరనికాయఅట్ఠకథ
7. **పరమత్థజోతికా** - ఖుద్దకపాఠ, సుత్తనిపాత అట్ఠకథలు
8. **ధమ్మపదట్ఠకథా** - ధమ్మపదంఅట్ఠకథ
9. **జాతకట్ఠకథా** - జాతకఅట్ఠకథ
10. **అట్ఠసాలినీ** - ధమ్మసంగణిఅట్ఠకథ
11. **సమ్మోహవినోదనీ** - విభంగఅట్ఠకథ
12. **పంచపకరణట్ఠకథా** - అభిధమ్మంలోని* మిగిలిన ఐదు గ్రంథాల అట్ఠకథలు

వచ్చిన పని అయ్యింది. స్ఫూర్తిప్రదాతలు రేవతభిక్షువు, సంఘపాల భిక్షువు గుర్తుకు వచ్చారు. వారు ఇప్పుడు లేరు. ఏది శాశ్వతం? అంతా అనిత్యతచే

---

* *అభిధమ్మ పిటకంలో మొత్తం ఏడు గ్రంథాలు: 1. ధమ్మసంగణి, 2. విభంగ, 3. ధాతుకథా, 4. పుగ్గలపఞ్ఞత్తి, 5. కథావత్థు, 6. యమక, 7. పట్ఠాన.*

*విసుద్ధిమగ్గతో చేర్చి ఇన్ని అట్ఠకథలను ఒకరే వ్రాసినారనే విషయాన్ని గ్రంథపరిశోధకులు ఒప్పుకొనరు. భాష, శైలి ఇత్యాది అంశాలను తరచి చూసి సందేహాలను వెలిబుచ్చుతారు. బుద్ధఘోషాచార్యుల తొలిగ్రంథం విసుద్ధిమగ్గ*

⟶

కబళింపబడేదే! మహావిహారలోని బోధివృక్షానికి* ప్రదక్షిణం చేస్తున్నప్పుడు ఆచార్య బుద్ధఘోషునికి గయాక్షేత్రం మనస్సులో మెదిలింది. "ఈ పండుటాకు అక్కడ రాలిపోతే బాగుండును" అనుకొని మగధకు ప్రయాణమయ్యాడు. గయాక్షేత్రం చేరిన కొన్నాళ్ళకు బుద్ధఘోషుడు భౌతికకాయాన్ని విడిచి ధర్మకాయంలో కలిసిపోయాడు.

*గమనిక :– ఆచార్య బుద్ధఘోషుని జీవితకథలు సింహళదేశీయులూ వ్రాశారు. బర్మాదేశీయులూ వ్రాశారు. ఈ వ్యాసానికి ఆధారం సింహళదేశీయుల మహావంశం గ్రంథంలోని పరిశిష్టభాగమైన చూళవంశం.*

---

← *అయినప్పుడు అందులో తరువాత వ్రాయబడిన అట్ఠకథల ప్రస్తావన ఎలా చోటు చేసుకొంటుంది? అని కూడా ప్రశ్నిస్తారు. అట్ఠకథలను రచించిన తరువాత చివరగా ఆయన మళ్ళీ విసుద్ధిమగ్గను మార్పులు కూర్పులు చేర్పులతో వ్రాసియుండవచ్చుకదా అని సంప్రదాయవాదుల అభిప్రాయం. బుద్ధఘోషాచార్య విరచిత గ్రంథాల్లో ఒక్క జ్ఞానోదయం కనుమరుగయ్యింది. తక్కినవన్నీ ఇప్పటికీ నిలిచియున్నాయి.*

* *అశోకచక్రవర్తి కుమారుడు మహేంద్రుడు గయాక్షేత్రంనుండి తెచ్చి నాటిన మొక్కయే కాలాంతరంలో ఆ మహావృక్షమయ్యింది.*

# ఉపోద్ఘాతం

ఇంగ్లీషులో virtue, ethics, morality, good conduct, discipline ఈ ఐదు పదాల అర్థాలను "శీలం" పదం కలిగియున్నది.

శీలం అనేది వస్తువా? గుణమా? అని ప్రశ్నిస్తే వస్తువు కాదు, గుణము కాదు– కర్మ అని సమాధానం. శీలం, క్రియాస్వరూపం కనుక కర్మ అవుతుంది. కర్మలు మూడు విధాలు: కాయికం, వాచికం, మానసం. కాయిక వాచిక కర్మలను చేయించేది చేతన (will / volition/ intention) అనబడే చిత్తకదలిక కనుక చేతనయే కర్మ అవుతుంది. చేతన వల్ల జరిగే కాయిక వాచిక కర్మలకు "చేతయిత్వా కర్మ"* అని పేరు.

ఏ విధమైన చేతనలు (కర్మలు) శీలం అనిపించుకొంటాయి? అని ప్రశ్నించుకొంటే ఏ కర్మలు చేసినందువల్ల ఆ తరువాత భవిష్యత్తులో (సమీప భవిష్యత్తు కావచ్చు, దూరభవిష్యత్తు కావచ్చు) విప్రతిసారం (పశ్చాత్తాపం = regrets = కౌకృత్యం) కలుగదో అట్టి కర్మలను శీలం అనవచ్చు.

భవిష్యత్తులో విప్రతిసారం కలిగేది కలుగనిది మనకు ఇప్పుడు తెలియదుకదా కనుక ఇప్పుడు చేస్తున్న పనులు శీలవంతములా కాదా ఇప్పుడే తెలుసుకోవడం ఎలా? అని ప్రశ్న ఉదయిస్తుంది.

బుద్ధిపూర్వకంగా (intentionally) చేసే పనులు ఏదో ఒక ప్రయోజనాన్ని సాధించే ఉద్దేశంతోనేకదా. మానవుల ప్రయోజనాలు (aims) ఎన్ని రకాలుగానైనా ఉండనీ– అన్ని రకాలు రెండు వర్గాల్లో ఇముడుతాయి. 1. హేయం (వదిలించుకొనవలసినవి), 2. ఉపాదేయం (పొందవలసినవి). హేయాన్ని ఉపాదేయంగా ఉపాదేయాన్ని హేయంగా తారుమారు చేసుకొనకుండా హేయాన్ని

---

* *"ఇలా ఇలా చేస్తాను, ఇలా ఇలా పలుకుతాను" అని మనస్సులో సంకల్పించిన తరువాత జరిగే కాయిక వాచిక కర్మలకు 'చేతయిత్వా కర్మ' అని పేరు.*

హేయంగా ఉపాదేయాన్ని ఉపాదేయంగా గుర్తించి తదనుగుణంగా చేసే పనులు శీలవంతములు అవుతాయి. భవిష్యత్తులో విప్రతిసారానికి దారి తీయదు. హేయాన్ని హేయంగా ఉపాదేయాన్ని ఉపాదేయంగా సరిగ్గా గుర్తించడం ఎలా? అనే ప్రశ్న ఎదురవుతుంది. సరియైన జ్ఞానం (సమ్యక్‌జ్ఞానం) ద్వారా అని సమాధానం. సమ్యక్‌జ్ఞాన పూర్వకంగా జరిగే పనులు శీలవంతములు అవుతాయి.

సమ్యక్‌జ్ఞానం లేనివాళ్ళు శీలవంతులు కాలేరా? అని ప్రశ్నిస్తే సమ్యక్ జ్ఞానం లేకపోయినా పనులను శీలవంతం చేసుకొనే అవకాశం పుష్కలంగా ఉన్నది అని సమాధానం. ప్రమాణమే (సమ్యక్‌జ్ఞానం = right knowledge) శరీరంగా కలవాడు సమ్మాసంబుద్ధుడు. కనుక బుద్ధభగవానుని బోధనలకు అనుగుణంగా నడచుకొంటే ఆ నడత సమ్యక్‌జ్ఞాన పూర్వకమైన నడతయే అవుతుంది. అది శీలవంతమే అవుతుంది. భవిష్యత్తులో విప్రతిసారానికి ఇసుమంత అవకాశం కూడా ఇవ్వనిదిగా ఉంటుంది.

బుద్ధవచన సాగరాన్ని మథించిన ఆచార్య నాగార్జునులవారు శీలస్వరూపాన్ని మూడే మూడు పదాల్లో తేటతెల్లం చేశారు. 1. ఆత్మ సంయమం (self - restraint), 2. పరానుగ్రహం (benefiting others), 3. మైత్రం (loving kindness).

# శీలం

భగవానుడు శ్రావస్తినగర సమీపంలోని జేతవనంలో ఉన్నప్పుడు ఒకనొక దేవపుత్రుడు భగవానుణ్ణి సమీపించి ఇలా ప్రశ్నించినాడు:

**అంతో జటా బహి జటా జటాయ జటితా పజా**
**తం తం గోతమ పుచ్ఛామి కో ఇమం విజటయే జటం**

జనులు తృష్ణాజాలంలో* చిక్కుకుని అలమటిస్తున్నారు. లోపలా జంజాటమే. బయటా జంజాటమే. గౌతమా, నిన్నడుగుచున్నాను- ఎవడు ఈ జంజాటాన్ని వదిలించుకొని ముక్తిని పొందగలడో చెప్పుము.

ఈ ప్రశ్నకు సమాధానంగా భగవానుడు క్రింది గాథను పలికినాడు.

**సీలే పతిట్ఠాయ నరో సపఞ్ఞో చిత్తం పఞ్ఞం చ భావయం**
**ఆతాపీ నిపకో భిక్ఖు సో ఇమం విజటయే జటం**

ఈ ఒక్క గాథను వివరించేందుకు బుద్ధఘోషాచార్యులవారు ఆరువందల

---

* *ముసలినక్క ఒకటి అడవిలో తిరుగుచూ కింశుకవృక్షాన్ని చూసింది. కింశుకవృక్షం పువ్వులు చూడడానికి ఎర్రగా మాంసం ముద్దల్లా కనిపిస్తాయి. నక్కకు మహదానందం కలిగింది. "నా భాగ్యమే భాగ్యం! మాంసవృక్షాన్ని కనుక్కొన్నాను!" అనుకొంటూ చెట్టు వద్దకు పరుగున వచ్చి రాలిపడియున్న పువ్వులను ఆత్రంగా నోట్లోకి తీసుకొని నమిలిచూసి ఊసివేసి "ఇది మాంసం కాదు. అది మాంసం" అనుకొంటూనే జీవితం గడిపివేసింది. సుఖమూ శాంతీ పొందలేదు. వృథా ఆయాసంగానే జీవితం గడిచింది. ఆ ముసలినక్క జీవితం లాగానే మానవుల జీవితాలూ నడుస్తున్నాయి. ముసలినక్క జీవితంలాంటి జీవితం వద్దనుకొనేవాళ్ళు బుద్ధభగవానుని బోధనలను శ్రద్ధతో ఆలకించవలెను.*

పుటల **విసుద్ధిమగ్గ** గ్రంథాన్ని రచించినారు. ఈ గాథలో **ప్రజ్ఞ*** పదం మూడు సార్లు వస్తుంది. 1. సపఞ్ఞో, 2. పఞ్ఞం, 3. నిపకో. మొదటిది సహజప్రజ్ఞను అంటే పుట్టుకతో సంక్రమించిన ప్రజ్ఞను తెలుపుతుంది. రెండవది విపశ్యనాప్రజ్ఞను (insight), మూడవది సంప్రజన్యాన్ని (full awareness) తెలుపుతుంది. ఇక "చిత్తం" అనే పదం సమాధిని (చిత్తైకాగ్రత) తెలియజేస్తున్నది. "ఆతాపీ" అనే పదం ఉత్సాహం (వీరియం) అనబడే ఒక చిత్తధర్మాన్ని తెలుపుతుంది. "భిక్ఖు" అనే పదం చిత్తంలోని కాలుష్యాలను తొలగించుకొనే పనియే ప్రధానంగా పెట్టుకొన్న వ్యక్తిని తెలుపుతుంది. మొత్తం గాథకు సంగ్రహంగా

---

* *ప్రజ్ఞ అంటే ఏమిటి విసుద్ధిమగ్గనుండియే వివరణం. తెలియడం అనేది సంజ్ఞకు* (perception), *విజ్ఞానానికి,* (knowledge), *ప్రజ్ఞకు* (wisdom) *సామాన్య లక్షణం అయినప్పటికీ ఈ మూడింటికీ తేడా ఉన్నది. "ఇది నీలం ఇది పీతం" అని వస్తువుల అవస్థా విశేషాలను మాత్రమే సంజ్ఞ* (perception) *తెలుసుకొంటుంది. అంతకుమించి లేదు. "ఇది నీలం ఇది పీతం" అని తెలియడంతో బాటుగా "ఇది అనిత్యం, దుఃఖం, అనాత్మ" అనే లక్షణజ్ఞానాన్ని కూడా విజ్ఞానం* (knowledge) *తెలుసుకొని అంతకుమించి లేదు. "ఇది నీలం ఇది పీతం, ఇది అనిత్యం, దుఃఖం, అనాత్మ" అని తెలియడంతో బాటు ధమ్మస్వభావాన్ని కూడా ప్రజ్ఞ* (wisdom) *తెలుసుకొని విరక్తి పుట్టిస్తుంది అంటే మార్గప్రాదుర్భవానికి కారణం అవుతుంది. పై విషయాన్ని తేటతెల్లం చేసేందుకు ఆచార్యులు ఒక దృష్టాంతం ఇచ్చినారు. హైరణ్యకుని* (money changer) *బల్లమీది నాణాల పోగు ముగ్గురికీ కనిపిస్తూనే ఉన్నది. గ్రామంనుండి తండ్రితో బాటు అక్కడికి వచ్చిన చిన్నపిల్లవానికి, అతని తండ్రికి, హైరణ్యకునికి- ముగ్గురికీ కనిపిస్తున్నది. చిన్నపిల్లవాడు వాటి ఆకారాలను గుండ్రం, చదురం వరకు గుర్తించాడు. వాటి మీద ఏవో బొమ్మలు గీట్లు ఉండడమూ గుర్తించాడు. అంతకుమించి లేదు. అతని తండ్రి వాటిని "జీవితాన్ని సుఖమయం చేసే విలువ కలిగినవి" అని కూడా గుర్తించాడు. హైరణ్యకుడు "అసలు నాణెం ఏది, నకిలీ నాణెం ఏది, ఏ నగరానివి? ఏ దేశానివి"- ఇటువంటి విశేషాలను కూడా గుర్తించినాడు.*

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Sheelam+Dhyanam**

* * *